క్లుప్తంగా

పందుల స్వైర విహారం



భూపాలపల్లి రూరల్: పట్టణంలోని సుభాస్ కాలనీలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. పాలకులు, అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన స్పందించి పందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మహిళపై అత్యాచారం?

పలిమెల: మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళపై అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడినట్టు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బహిర్భూమికి వెళ్లిన సమయంలో బలాత్కరించగా సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు సమాచారం.

పెట్రోల్ బంక్ ప్రారంభం



రేగొండ: కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు ఓంప్రకాశ్ వీరబ్రహ్మం, భిక్షపతి, చందు, రాజయ్య, విజేందర్, రమణారెడ్డి, రాజు ఉన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీసాయిబాబా దేవాలయ ఆవరణలోని ఫంక్షన్ హాల్లో హైదరాబాద్‌కు చెందిన శంకర కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వంద మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 30 మందికి సర్జరీలు చేయాలని వైద్యులు నిర్ధారించారు. వీరందరికి ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ భోజన వసతి కల్పించి ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌లోని శంకర ఐ ఆస్పత్రికి ఆపరేషన్ నిమిత్తం పంపించారు. వీరందరికీ గురువారం రోజున కంటి ఆపరేషన్‌లు చేస్తారని ప్రభాకర్ తెలిపారు. ఆస్పత్రి సిబ్బంది రాహుల్ ఐ గేర్, దేవాలయం కమిటీ కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి చిందుకూరి వెంకట్రావు, అటిక సతీష్, ఎగ్గడి జగదీష్, మాదరి తిరుపతి, బట్టు రమేష్ బ్యూటిషన్ ట్రైనర్ సరిత, బ్యూటిషన్ కోర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీ స్టాల్ ధ్వంసం

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని మాలోత్ నర్సింహకు చెందిన టీ స్టాల్ దుకాణాన్ని గుర్తుతెలియని దుండగులు మంగళవారం రాత్రి ధ్వంసం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాయలం సమీపంలో టీ స్టాల్ ఉంది. దుండగులు సామాన్లు భద్రపర్చుకునే గది సిమెంట్ గోడలు, ఫర్నిచర్, టీ ప్లాస్కులను పగులకొట్టారు. టీ కాసే పాత్రలను ధ్వంసం చేసినట్లు యజమాని నర్సింహ తెలిపారు. ఈ విషయంపై బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సర్వర్ సమస్య!



రంగయ్యపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

- ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో జాప్యం
- వివరాల నమోదులో ఇబ్బందులు
- ఈ నెలాఖరు వరకు గడువు

రేగొండ: మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల సర్వే నెమ్మదిగా కొనసాగుతుంది. ఇందిరమ్మ యాప్ సర్వర్ సమస్యతో దరఖాస్తుదారుల వివరాల నమోదులో ఆలస్యం అవుతుంది. గతేడాది నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నా లబ్ధిదారులకు ఈ నెల 12 నుంచి గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు సర్వే చేపడుతున్నారు. ఈ సర్వేను ఈ నెల 31 వరకు పూర్తి చేయాలని ప్రభుత్వం సూచించింది. మండలంలో 18 వేలకు పైగా మంది ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ఇప్పటి దాదాపు ఇప్పటి వరకు 33 శాతం వరకు పరిశీలన పూర్తయినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

ఒక్కో ఇంటికి 15 నుంచి 20 నిమిషాలు..

దరఖాస్తుదారుల ఇంటి వివరాలు నమోదు చేసేందుకు సర్వర్‌లో నెలకొన్న సమస్యతో పంచాయతీ కార్యదర్శులు ప్రారంభంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్వర్ స్లోగా మారడంతో పాటు ఇంటర్నెట్ సరిగ్గా లేకపోవడంతో దరఖాస్తుదారుల ఇంటి వివరాలు నమోదు చేసి ఫొటోలను అప్‌లోడ్ చేయడానికి ఆలస్యమవుతుంది. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలు, ఫొటోలను నమోదు చేసేందుకు సుమారు 15 నుంచి 20 నిమిషాలు సమయం పడుతుందని కార్యదర్శులు పేర్కొంటున్నారు.

ఇళ్లున్న వాళ్లే దరఖాస్తు..

పలు గ్రామాలలో కొందరికీ సొంత ఇల్లు ఉన్నప్పటికీ, లేదని పేర్కొంటూ ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో సర్వేకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారులకు సొంత ఇల్లు ఉన్నట్లు గుర్తిస్తున్నారు. మరికొందరు సొంతింట్లో ఉన్నప్పటికీ అద్దె ఇంట్లో ఉంటున్నామని కార్యదర్శులతో చెబుతున్నారు. ఇంటి ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేసేందుకు ఒప్పుకోవడం లేదు. ఫొటో అప్‌లోడ్ చేస్తే కొత్త ఇల్లు మంజూరు కాదంటూ కార్యదర్శులపై రాజకీయ ఒత్తిళ్లు తెచ్చి ఇల్లు లేదని వివరాలు నమోదు చేయించుకున్నట్లు తెలుస్తుంది.

‘నిర్వాసితులను పట్టించుకోని మంత్రి’

- బీఆర్ఎస్ నాయకుడు శ్రావణ్‌కుమార్

కాటారం: చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన గారెపల్లి రిజర్వాయర్, పంపహౌస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసిత రైతులను ఈ ప్రాంతానికి చెందిన మంత్రి శ్రీధర్‌బాబు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ మండల నాయకుడు జక్కు శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు పంప్‌హౌస్, రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా గారెపల్లి, చిద్నెపల్లికి చెందిన రైతులు భూములు కోల్పోయినట్లు తెలిపారు. ఏళ్లు గడుస్తున్న నిర్వాసిత రైతులకు పరిహారం అందక అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారని పేర్కొన్నారు. నిర్వాసితులు తమ సమస్యను పలుమార్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో నిర్వాసితుల సమస్యను పరిష్కరించి చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయిస్తానని ఎన్నికల సమయంలో శ్రీధర్‌బాబు ఇచ్చిన హామీ మర్చిపోయారని విమర్శించారు. నిర్వాసిత రైతులకు నష్టపరిహారం వడ్డీతో సహా ఇప్పించాల్సిన బాధ్యత మంత్రిపై ఉందన్నారు.

రైతులపై కక్ష సాధింపు చర్యలు

- సీపీఎం మండల కార్యదర్శి చంద్రారెడ్డి

గోవిందరావుపేట: నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించాలని సీపీఎం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పస్రా పార్టీ కార్యాలయంలో సూర్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.బీజేపీ ప్రభుత్వం వ్యవసాయాన్ని కార్పొరేట్ చేసే కుట్రలో భాగంగా రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. భూ భారతి అనే చట్టం ద్వారా ప్రతి రైతుకు పట్టాలు అందించాలని అన్నారు. డిసెంబర్ 27న మండల కేంద్రంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని చేపడుతున్న ధర్నా కార్యక్రమంలో పోడు రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అలాగే లక్నవరం చెరువు కాలువల మరమ్మతులు చేపట్టాలని అన్నారు. వెంకట్‌రెడ్డి, ధర్మారెడ్డి, సారయ్య, రామస్వామి, లెనిన్, సదానందం పాల్గొన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి



టేకుమట్ల: వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

టేకుమట్ల: భారత రత్న, మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకలను మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శులు గుర్రపు నాగరాజు, బండారి సమ్మయ్య, నాంసాని రమేశ్, అమిరిశెట్టి రమేశ్, రాజేందర్, సుదర్శన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రఘు, రవిందర్, శ్రీహరి, శ్రీకాంత్, మహేష్, రాకేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కాటారం: మండల కేంద్రంలోని బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో బుధవారం వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. అనుక్షణం దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం గూర్చి ఆలోచించిన గొప్ప నాయకుడు వాజ్‌పేయి అని కొనియాడారు. వాజ్‌పేయ్ స్ఫూర్తితో ప్రధాని మోదీ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి, ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు దుర్గం తిరుపతి, నాయకులు బొమ్మన భాస్కర్ రెడ్డి, సంపత్, అంకన్న, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలలో..



కాటారం: కేక్ కట్ చేస్తున్న నాయకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

ములుగు రూరల్: మండలంలోని పందికుంట పుల్యాల గోపాల్‌రెడ్డి, దేవనగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చలుగు సంతోష్ తండ్రి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాలను మంత్రి సీతక్క బుధవారం పరామర్శించారు. ఆమె వెంట గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, పార్టీ నాయకులు ఉన్నారు.

మండలంలోని మల్లంపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జంగం సురేశ్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ బుధవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్‌ఖాన్, రేవంత్‌యాదవ్, జయపాల్‌రెడ్డి, రవి ఉన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



వెలిశాలలో కోటగిరి సతీశ్‌గౌడ్‌కు కేక్ తినిపిస్తున్న పాస్టర్



కాళేశ్వరం: ఎడపల్లిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

చిట్యాల: మండలంలో క్రిస్మస్ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. నైన్‌పాక బెతెస్త ప్రార్థనా మందిరంలో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్, సంఘస్తులు, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ నాయకులు క్రాంతికుమార్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, భూక్య సుజాత, దాసరి తిరుపతి, రవీందర్ రావు, రమణాచారి, కట్టెకోళ్ల రాజు, రాజేందర్, రాజు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు, మండలంలోని కుందనపల్లి, వెలిశాల ఏసుక్రీసు ప్రార్థనా మందిరాల్లో క్రిస్టమస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి హాజరై క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బండారి స్వామి, థామస్, ప్రభుదాస్, సాలోమన్, సంఘస్తులు శాస్త్రాల కిరణ్, సలికొమ్ముల రవీందర్, మాట్ల శ్రీనివాస్, తిరుపతి, ఎరివెల్లి మహేష్, జియో జీ స్టాన్లీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదర్ల అశోక్, సాంబయ్య, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

కాటారం: కాటారం, మహాముత్తారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో క్రైస్తవ మతస్థులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బైబిల్ చదివి ఏసుక్రీస్తు సందేశాలను వినిపించారు. కాటారం చర్చిలో జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య పాల్గొని మాట్లాడారు. ఏసు మార్గం అనుసరనీయం అని సమస్త మానవళి శాంతి కోసం కృషి చేసిన ఏసు జీవితం ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమాల్లో పాస్టరు బొడ్డు సామెల్, రవీందర్, ప్రభుదాస్, రాజేశ్, క్రైస్తవ మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు క్రిస్మస్ పండుగ వేడులను నిర్వహించారు. చర్చిల్లో కేకు కట్ చేసి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు. పాస్టర్లు ఏసుక్రీస్తు బోధనలు చదివి వినిపించారు. ఆయన మార్గం అనుసరించాలని పేర్కొన్నారు. బైబిల్ పఠనం చేశారు. చిన్న, పెద్దలతో పాటు మహిళలు కొత్త బట్టలు ధరించి ప్రత్యేక పార్ధనల్లో పాల్గొన్నారు.

రేగొండ: మండల కేంద్రంలోని చర్చిలో పాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఏసు జీవిత చరిత్రను వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే క్రిస్మస్ సందర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐత సదానందం, మాచర్ల సంతోష్, మంతెన సారయ్య, బొట్ల థామస్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



రేగొండ: చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్, క్రైస్తవులు



కుందనపల్లిలో..



టేకుమట్ల సీఎస్ఐ చర్చిలో..



టేకుమట్ల పవర్ ఆఫ్ గాడ్ చర్చిలో..

ప్రమాదకరంగా మలుపులు



సరస్సుకు వెళ్లే దారిలో బుస్సాపూర్ సమీపంలో ప్రమాదకరంగా మలుపు



లక్నవరం సమీపంలో ప్రమాదకరంగా ఉన్న మలుపు

- లక్నవరం సరస్సుకు వెళ్లే దారిలో ఆదమరిస్తే అంతే..
- కనిపించని సూచిక బోర్డులు
- ఇబ్బంది పడుతున్న పర్యాటకులు

గోవిందరావుపేట: తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, మహారాష్ట్ర నుంచి నిత్యం వేలాది మంది పర్యాటకులు లక్నవరం సరస్సు అందాలను చూడటానికి వస్తుంటారు. చల్వాయి గ్రామంలోని జాతీయ రహదారి నుంచి ఏడు కిలోమీటర్ల బుస్సాపూర్ గ్రామం మీదుగా లక్నవరం చేరుకోవాలి. ఇటీవల రాష్ట్ర మంత్రి సీతక్క చొరవతో చల్వాయి జాతీయ రహదారి నుంచి బుస్సాపూర్ వరకు రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టారు. కానీ బుస్సాపూర్ నుంచి లక్నవరం సరస్సుకు 3 కిలోమీటర్లు సింగిల్ రోడ్డుతో ఉంది. ఈ మూడు కిలోమీటర్ల దూరంలో ప్రమాదకరమైన ఎత్తైన లోయలతో కూడిన మలుపులు ఉన్నాయి. నిత్యం ఈ రోడ్డు పర్యాటకులతో రద్దీగా ఉంటుంది. మలుపుల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేవు. అలాగే ఎత్తైన లోయల వద్ద రక్షణకు ఏలాంటి ఏర్పాట్లు లేవు. దారికి ఇరువైపులా చెట్లు పెరగడంతో వాహనాలు దగ్గరికి వచ్చే వరకు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఘాట్ రోడ్డు కావడం సూచిక బోర్డులు లేకపోవడంతో మలుపులు గుర్తించక వాహనాలను నియంత్రించటం ప్రయాణికులకు కష్టంగా ఉంది. ఇప్పటికైన అధికారులు స్పందించి మలుపుల వద్ద సూచిక బోర్డులతోపాటు లోయల వద్ద రక్షణకు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.


క్లియరెన్స్ రావాలి



బుస్సాపూర్ గ్రామం నుంచి లక్నవరం సరస్సుకు వెళ్లే దారిలో మలుపులు ఉన్న మాట వాస్తవమే. కానీ రోడ్డు విస్తరణ చేపట్టాలంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నుంచి క్లియరెన్స్ రావాలి. వారు క్లియరెన్స్ ఇస్తే రోడ్డు విస్తరణ కోసం మంజూరు తీసుకోని పనులు చేపడుతాం.

– దర్మేందర్ రావు, డీఈఈ, గోవిందరావుపేట

ప్రమాదకరంగా ఉన్నాయి



బుస్సాపూర్ గ్రామం నుంచి సరస్సుకు వేళ్లే దారిలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇప్పటికే పలుమార్లు మలుపుల వద్ద ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి. మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్, బుస్సాపూర్

పదవి పొడిగించడంపై హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: సింగరేణి సీఎండీగా బలరాం నాయక్‌ను మళ్లీ సంవత్సరం పదవిని పొడిగించడంపై భూపాలపల్లి సింగేణి భూ బాధితులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భూనిర్వాసిత బాధితులు మాట్లాడారు. భూనిర్వాసితుల సమస్యలు సీఎండీ బలరాం నాయక్‌తోనే పరిష్కారం అవుతాయనే నమ్మకం ఉందన్నారు. ఆయన పదవిని మరో సంవత్సరం పాటు పొడించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి భూ నిర్వాసితులు ఆకుదారువాడ, పక్కిరిగడ్డ వాసులు ఐబుర్ర మనోజ్ గౌడ్, బుర్ర సాయికిశోర్, సాయి జీవన్, మహేందర్, శివ, మల్లయ్య పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న రమేశ్

టేకుమట్ల: మండలంలోపి పంగిడిపల్లిలో పెద్దమ్మతల్లి ఆలయానికి శ్రీమిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేశ్ బుధవారం రూ.10వేల విరాళాన్ని ముదిరాజ్ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ.. ఆలయానికి అడగగానే విరాళం అందించిన శ్రీమిత్ర ఫౌండేషన్ చైర్మన్, కాళేశ్వరం ఆలయ మాజీ ధర్మకర్త అట్టెం రమేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యసొసైటీ చైర్మన్ చిలవేని శంకర్, ఫౌండేషన్ మండల కన్వీనర్ తిప్పనవేని నాగరాజు, మత్స్యసొసైటీ నాయకులు నర్సయ్య, మొగిళి, రవి, సమ్మయ్య, వెలిశాల శాఖ అధ్యక్షులు ఊటిపెల్లి సమ్మయ్య, తుమ్మల నాగరాజు, తదితరులు ఉన్నారు.

ప్లాట్ కొనిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్



అరెస్ట్ చూపిస్తున్న పోలీసులు

భూపాలపల్లి అర్బన్: పట్టణ శివారు మంజూర్‌నగర్‌లో ప్లాట్ కొనిస్తానని మోసం చేసి ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్వర కాలనీలో ప్లాట్ కొనిస్తానని రూ.25లక్షలు తీసుకొని గణపురం మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన అల్లూరి కుమార్ మోసం చేసినట్లు తెలిపారు. వరంగల్‌కు చెందిన అయిత లీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేసినట్లు తెలిపారు. మూడు, నాలుగు సంవత్సరాలుగా ప్లాట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసినట్లు సీఐ వివరించారు. దీంతో కుమార్‌కు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.